దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)

డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన

ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2016-2017

"శ్రీ దుర్ముఖి నామ సం॥ర రాశి ఫలితాలు"

మీకు ఉచితంగా అందిస్తున్న వారు



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)

www.oursubhakaryam.com



# 2016-2017 శ్రీ దుర్ముఖి నామ సంవత్సర కుంభ రాశి రాశి ఫలితాలు



**ఆదాయం: 08  రాజపూజ్యం :07  వ్యయం : 08  అవమానం : 02**

మీ జన్మనక్షత్రం ధనిష్ట 3,4పా॥ శతభిషం 1,2,3,4 పా॥ పూర్వాభాద్ర 1,2,3 పా॥లలో ఒకటి అయిన మీది కుంభరాశి అగును. మీ పేరులోని మొదటి అక్షరం "గూ,గే,గో,సా,సీ,సు,సే,సో,దా" అను అక్షరములలో ఒకటి అయినచో మీది కుంభ రాశి

శ్రీ దుర్ముఖి నామ సంవత్సరంలో కుంభరాశి వారికి సంవత్సర ప్రధమ, ద్వితీయ భాగములు అనుకూలంగానూ, అంతిమ భాగం వ్యతిరేకంగాను ఉండును. సంవత్సర ప్రారంభం నుండి 11-8-2016 వరకూ గురువు యోగపూరిత కాలమును కలిగించును.

అవివాహితులకు చక్కటి జీవిత భాగస్వామి లభించును. కళత్ర సౌఖ్యత ఏర్పడును. జీవిత భాగస్వామితో సమస్యలు తొలగును. 11-8-2016 తదుపరి ఎంత ధనామర్జించినా నిలువని పరిస్థితులు ఏర్పడును. దశ ఫలించదు.

సంవత్సర ప్రారంభం నుండి 26-1-2017 వరకూ శని చక్కటి గౌరవ ప్రదమైన జీవనం ప్రసాదించును. కార్యములు మాత్రము నిదానంగా పూర్తి అగును. 26-1-2017 తదుపరి విశేషమైన ధనార్జన ఏర్పరచును.

సంవత్సరం అంతయూ రాహు-కేతువులు ఫలించరు. శారీరక అనారోగ్యమును, ధనవ్యయమును, ధార్మిక చింతనను ఏర్పరచును.

**దోషములు - శాంతులు :**

తీవ్ర అనారోగ్యంతో బాధింపబడువారు రాహు-కేతువులకు శాంతి జరుపవలెను.

**1. చైత్రమాసం : (8 ఏప్రియల్ 2016 నుండి 6 మే 2016 వరకూ)**

ఈ మాసంలో చక్కటి ధనాదాయం కొనసాగును. సంతానం వలన లాభము, సంతోషము ఏర్పడును. శత్రు విజయం, ఉన్నతాధికారుల వలన ప్రశంసలు పొందెదురు.

ఈ మాసంలో ధనిష్ఠా నక్షత్రీకులకు ఏప్రియల్ 9, 16, 28 మే 5 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు ఏప్రియల్ 14, 22, 25 మరియు మే 4వ తేదీలు మంచివికావు.

**2. వైశాఖమాసం : (7 మే 2016 నుండి 5 జూన్ 2016 వరకూ)**

ఈ మాసంలో కాలం అనుకూలంగా ఉండును. ఉద్యోగ, వ్యాపార జీవనముల వారికి సామాన్య ఫలితములు. కుటుంబ వ్యవహారాలలో నమ్మక ద్రోహమునకు గురి అగుదురు. కళత్ర జీవనంలో సౌఖ్యత, ధనాదాయం సామాన్యం.

ఈ మాసంలో ధనిష్ఠా నక్షత్రీకులకు మే 13, 23 జూన్ 1 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు మే 12, 20, 22 తేదీలు మంచివి కావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు మే 11, 13, 21 తేదీలు మంచివి కావు.

**3. జ్యేష్ఠమాసం : (6 జూన్ 2016 నుండి 4 జూలై 2016 వరకూ)**

ఈ మాసంలో చక్కటి గౌరవ ప్రాప్తి, సమాజంలో గుర్తింపు లభించును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు లాభించును. ధనాదాయం బాగుండును. నూతన వాహన కోరిక నెరవేరును. వైవాహిక జీవనంలో ఆశించిన సంతోషాలు పొందెదురు.

ఈ మాసంలో ధనిష్ఠా నక్షత్రీకులకు జూన్ 11, 19, 22, 28 మరియు జూలై 3 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు జూన్ 8, 16, 18, 27 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు జూన్ 7, 9, 17 తేదీలు మంచివి కావు.

C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా|| పి. అరవింద్
M.A., (Astrology)



**4. ఆషాఢమాసం : (5 జూలై 2016 నుండి 2 ఆగష్టు 2016 వరకూ)**

విదేశీ జీవన ప్రయత్నాలు, సంతాన సంబంధ ప్రయత్నాలు లాభించును. జీవిత భాగస్వామికి స్వల్ప అనారోగ్యం. కార్యమార్గంలో అవరోధాలు ఎదురైనప్పటికీ సహనంతో కార్య విజయం ఏర్పడును. ధనాదాయం సామాన్యం, మాసాంతంలో పితృవర్గీయులతో విభేదాలు.

ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు జూలై 7, 9, 27, ఆగష్టు 2 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు జూలై 6, 13, 25 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు జూలై 5, 7, 14 మరియు ఆగష్టు2 తేదీలు మంచివి కావు.

**5. శ్రావణమాసం : (3 ఆగష్టు 2016 నుండి 1 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో ధనవ్యయం అధికం. వైవాహిక సంబంధ వివాదాలు పరిష్కారమగును. కార్యభారం అధికమగును. మాస మధ్యమంలో ఆకస్మిక వివాదం, వాద ప్రతివాదనలు ఏర్పడును. కుటుంబ అనారోగ్యత బాధించును. స్థానచలన సంబంధిత విషయాలలో అనుకూల కాలం కాదు.

ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు ఆగష్టు 13, 15, 22, 24 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు ఆగష్టు 3, 10, 21, 30 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు ఆగష్టు 11, 28 తేదీలు మంచివి కావు.

**6. భాద్రపదమాసం : (2 సెప్టెంబరు 2016 నుండి 30 సెప్టెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో మిశ్రమ ఫలితాలు ఏర్పడును. విద్యా ప్రయత్నాలు జయమగును. ధనవ్యయం అధికం. ఉద్యోగ, వ్యాపార, వృత్తి జీవనముల వారికి సామాన్య స్థితి. నూతన వ్యాపారములు లాభించవు.

ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు సెప్టెంబరు 2, 9, 11, 18 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు సెప్టెంబరు 6, 8, 17 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు సెప్టెంబరు 7, 27 తేదీలు మంచివి కావు.

**7. ఆశ్వీయుజమాసం : (1 అక్టోబరు 2016 నుండి 30 అక్టోబరు 2016 వరకూ)**

ఈ మాసంలో జీవనదారిలో నూతన మార్గములు ప్రారంభమగును. నూతన గృహం లేదా భూ సంపద సంబంధిత ప్రయత్నాలు లాభించును. కోర్టు కేసులు అనుకూలం. ధనాదాయం బాగుండును. కుటుంబ అవసరాలకై ప్రయాణములు ఏర్పడును.

ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు అక్టోబరు 7, 9, 24, 26 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు అక్టోబరు 3, 5, 15, 23 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు అక్టోబరు 4, 22, 27 తేదీలు మంచివి కావు.

**8. కార్తీకమాసం : (31 అక్టోబరు 2016 నుండి 29 నవంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో కాలం అనుకూలంగా ఏర్పడును. జీవన సంతోషాలు, కుటుంబ సభ్యుల సహకారం లభించును. నూతన ఉద్యోగ అవకాశాలు లభించును. ధనాదాయం బాగుండును. విలాసయాత్రలు చేయుదురు. వ్యాపార వృద్ధికి ఇది అనువైన కాలం.

ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు నవంబరు 5, 12, 20 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు నవంబరు 2, 11, 19 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు నవంబరు 18, 20, 29 తేదీలు మంచివి కావు.

**9.మార్గశిరమాసం : (30 నవంబరు 2016 నుండి 29 డిశెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో ధనాదాయం మధ్యమం. వ్యయం అధికం. భాతృవర్గం వారితో కొద్దిపాటి తగవులు. ఆశించిన ధనం సమయానికి లభించదు. దూర ప్రాంత ప్రయత్నాలు సఫలమగును. నూతన ప్రయత్నాలు విజయం పొందలేవు.

ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు నవంబరు 30, డిశెంబరు 2, 9, 11, 29 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com

డిశెంబరు 8, 17, 24, 26 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు డిశెంబరు 16, 18, 25 తేదీలు మంచివి కావు.

**10. పుష్యమాసం : (30 డిశెంబరు 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

ఈ మాసంలో కుటుంబములోని పెద్ద వయస్సు వారికి మంచిదికాదు. ఉద్యోగ, వ్యాపార, వృత్తి జీవనము వారికి అభివృద్ధి ఏర్పడును. దూర ప్రాంత సందర్శణ, నూతన పరిచయాలు ఏర్పడును. ధన సంపాదనలో మిగులు అధికంగా ఉండదు. శుభకార్య సంబంధ వ్యయం చేయుదురు.

ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు జనవరి 6, 8, 16, 26 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు జనవరి 5, 13, 20 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు జనవరి 12, 14, 15 తేదీలు మంచివి కావు.

**11. పుష్యమాసం : (30 డిశెంబరు 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

ఈ మాసం అంత అనుకూలమైన ఫలితాలు కలిగించదు. శారీరక అనారోగ్యము, దు:ఖం ఎదురగును. శ్రమ అధికం. ఫలితం స్వల్పం. ఆధ్యాత్మిక చింతణ అలవడును. సొంత మనుష్యులంతా విరోధాలు బాదించును. సంతాన పరమైన విషయాలలో దైవ ఆశీస్సులు అవసరం.

ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు జనవరి 31 మరియు ఫిబ్రవరి 2, 11, 24 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు ఫిబ్రవరి 9, 17, 19 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు జనవరి 8, 10, 18 తేదీలు మంచివి కావు.

**12. ఫాల్గుణమాసం : (27 ఫిబ్రవరి 2017 నుండి 28 మార్చి 2017 వరకూ)**

గత మాసంలో వలె ఈ మాసంలో కూడా అనుకూల ఫలితములు పొందెదురు. ఈ మాసంలో ధనిష్టా నక్షత్రీకులకు మార్చి 3, 10, 12, 26 తేదీలు మంచివి కావు. శతభిషా నక్షత్రీకులకు మార్చి 9, 16, 20 తేదీలు మంచివికావు. పూర్వాభాద్రా నక్షత్రీకులకు మార్చి 8, 10, 19 తేదీలు మంచివి కావు.

## శుభం


**C Copy rights reserved with www.oursubhakaryam.com**

**We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com**